# GENIUS HIGH SCHOOL :: BHONGIR

TELANGANA TELUGU (CODE-089)

SAMPLE PAPER

సమయం: 3 గంటలు | మార్కులు: 80

## Section-A (10 Marks)

మన జానపద కళారూపాలలో "కురవంజి" చాలా ప్రాచీనమైనదని అనేకమంది పరిశోధకుల అభిప్రాయం. తెలుగు కావ్యాలలో కురవంజి ప్రస్తావన చాలా చోట్ల కనిపిస్తుంది. కొందరు "కొరవంజి" అని కూడా పిలుస్తారు. పరిశోధకుల దృష్టిని బట్టి విశ్లేషిస్తే "కురవంజి" కొన్ని మార్పులలో యక్షగానంగా మారిందని చెప్పవచ్చు. కురవంజి అంటే కొరవజాతి స్త్రీ. అయ్యలరాజు రామభద్రుడు తన రామాభ్యుదయంలో "చకోరని కొరవంజి మేళవముల గెలికలు సల్పిరి" అని అనడం వల్ల చాలా కాలంగా ఈ నాట్యం ఉందని ఊహించవచ్చు. వశీకరణం, ఆకర్షణం, సాముద్రికం ఇలాంటి విద్యల ఎన్నో మనకు ఉన్నాయి. మొదటి రోజుల్లో విడిగా ఉన్న ఈ పాటలు ఎలా కావ్యాలలో ప్రవేశించిందో మాత్రం ఇది అని చెప్పలేము.

ప్రశ్నలు:-

1. కురవంజి అంటే
   i. కొరవజాతి మనిషి ii. ఎరవజాతి మనిషి iii. కొరవజాతి స్త్రీ. iv. కొరవజాతి పురుషుడు.
2. "చకోరని కొరవంజి మేళవముల గెలికలు సల్పిరి" ఈ వాక్యం ఉన్న రచన.
   i. గురజాడ - కన్యాశుల్కం. ii రామభద్రుడు - రామాభ్యుదయం. iii [illegible] - కాలాతీతవ్యక్తులు iv. [illegible]
3. ఎరుక చెప్పడంతో పాటు మనకున్న విద్యలు.
   i. జాతకాలు, చరాలు. ii పాచికలు ఆకర్షణ, iii వశీకరణం, ఆకర్షణ, సాముద్రికం. iv. తంత్రాలు, భూత జాతాలు
4. పరిశోధకుల దృష్టిని బట్టి చూస్తే, విశ్లేషిస్తే కురవంజి
   i. అలాగే బొమ్మలాటగా ఉంది. ii. పగటి వేషగాడుగా మారింది. iii. యక్షగానంగా మారింది. iv. సంగీతంగా మారింది.
5. మొదటి రోజుల్లో ఈ కొరవంజి అనే పాటలు
   i. కావ్యాలలో ఉంది. ii విడిగా ఉంది. iii. కలిసి ఉంది. iv. పురాణాలలో ఉంది.

## Section-B (14 Marks)

II. నీ పేరు రణధీర్. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయినగర్ కాలనీ వాసివి. కొంత కాలంగా కాలనీలో దొంగతనాలు జరుగుతున్న విషయం తెలిసినప్పటికీ పోలీసుల గస్తీ (పెట్రోలింగ్) సరిగాలేదు. ఈ విషయంలో కాస్త శ్రద్ధ చూపమని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఒక లేఖ రాయండి. 1 x 6 = 6M

III. ఇతర దేశంలో స్థిరపడ్డ మీ మామయ్య చాలా రోజుల తరువాత ఈ దేశానికి వచ్చారు . మీ అమ్మ ఆనందానికి లెక్కలేదు. కానీ ఎక్కువ రోజులు ఉండకుండా వచ్చిన నాల్గవరోజే తిరిగి ప్రయాణమై వెళ్ళిపోయాడు. ఆరోజు మీ అమ్మ చాలా బాధపడింది . నీతో చాలాసేపు గడిపింది . వారి చిన్ననాటి ఆటలను , జ్ఞాపకాలను, పల్లెటూరి వాతావరణం మొత్తం నీకు వివరించింది . మీ అమ్మ బాధను చూసి , చెప్పే విషయాలను విని నీలో కలిగిన ఆలోచనలను దినచర్య రూపంలో రాయండి . 1 x 4 = 4M

IV. లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న తొమ్మిదిమంది బాలురను ట్రాఫిక్ సి.ఐ సత్యమూర్తి పట్టుకున్నారు. ఈ కింది ఆధారాలను ఉపయోగించుకుని ఈనాడు దినపత్రికకు వార్తను తయారు చేయండి. 1x 4 = 4M

ఆధారాలు :-

ఫిబ్రవరి 4 – వరంగల్ పట్టణం - కాకతీయనగర్ – ప్రభుత్వ లైసెన్స్ లేకుండా – తొమ్మిది మంది – ఆరాతీయగా – తొమ్మిది – పది తరగతులు – మైనర్లు – తల్లిదండ్రులను – పోలీస్స్టేషన్ – కౌన్సిలింగ్ – విపరీతమైన వేగం – ప్రమాదం – మరోక సారి ఇలా – జైలు శిక్ష పడే అవకాశం – తల్లిదండ్రులకు ధన్యవాదాలు- విద్యార్థుల క్షమాపణ పత్రం.

## Section-C (24 Marks)

V. క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువున ఇయబడిన ప్రశ్నలకు క్రింద గల జవాబులలో సరైన దానిని ఎన్నుకుని రాయండి. 3x1 = 3M

"మన శాస్త్రంబులు హక్కులున్ మనములున్ మాంగల్యముంటొందిపా".

i. పై పద్యములో గల గణాలు ఏవి?

(అ) భ,ర,న,భ,భ,ర,వ (ఆ) మ,స,జ,స,త,త,గ

(ఇ) స,భ,ర,న,మ,య,వ (ఈ) న,జ,భ,జ,జ,జ,ర

ii. పై పద్యంలో యతిమైత్రి ఎన్నో అక్షరము?

(అ) 11వ అక్షరము (ఆ) 12వ అక్షరము

(ఇ) 13వ అక్షరము (ఈ) 14వ అక్షరము

iii. పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది?

(అ) శార్దూలం (ఆ) ఉత్పలమాల

(ఇ) చంపకమాల (ఈ) మత్తేభం

VI. క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబు ఇవ్వండి. 3x1= 3M

(i) "హనుమంతుడు పెరిగినపుడు చుక్కలు తలలోని పువ్వులయ్యాయి". ఈ వాక్యంలోని అలంకారం ఏది ?

అ) ఉపమాలంకారం ఆ) అతిశయోక్తి అలంకారం ఇ) అర్థాంతరన్యాస ఈ) క్రమాలంకారం

(ii) ఈ క్రింది వానిలో క్రమాలంకారానికి ఉదాహరణ ఏది

అ) దేశం కోసం భగత్ సింగ్ ఉరిశిక్ష అనుభవించాడు

ఆ)మా ఊరి చెరువు సముద్రము వలె విశాలముగా ఉంది

ఇ) మా నానమ్మ తెల్లని జుట్టుతో, ముడతల శరీరంతో, చేతి కర్రతో అటు ఇటు తిరుగుతున్నది

ఈ) రామ, లక్ష్మణ, భరత శత్రుఘ్నులు సీతా ,ఊర్మిళా, మాండవి, శృతకీర్తి లను వివాహమాడిరి.

(iii) ఈ క్రింది వానిలో ఉపమాలంకారంలోని అంశాలు ఏవి

అ) సామాన్యము, విశేషము ఆ) ధర్మారోపణ, తేడా లేకుండా చెప్పుట

ఇ) జాతి, గుణము ఈ) ఉపమావాచకము, సమానధర్మము

VII. క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబు ఇవ్వండి. 3 X 1 = 3M

1. క్రింది పదాలలో రూపక సమాసానికి చెందిన పదం

అ) చక్రపాణి ఆ) కాంతివార్ధి ఇ) ముల్లోకాలు ఈ) గురుశిష్యులు

2. అన్య పదార్థ ప్రాధాన్యత కలిగిన సమాసం పేరు

అ) ద్వంద్వ ఆ) రూపక ఇ) ద్విగు ఈ) బహువ్రీహి

3. ద్వంద్వ సమాసం అనగా

అ) ఉభయ పదార్థ ప్రాధాన్యత కలది

ఆ) ఏక పదార్థ ప్రాధాన్యత కలది

ఇ) ఉభయ పదాలకు ప్రాధాన్యత లేనిది

ఈ) ఉభయులకూ అర్థం కానిది

VIII. క్రింది జాతీయాలకు అర్థాలు రాయండి. 3x1=3

1. వంటింటి కుండ.

2. ఏటిగట్టు.

3. చూపు(బు త్రేకులు.

IX. క్రింది సామెతలలో మూడింటికి అర్థాలు రాయండి 3x1=3.

1. ఉడుకో పక్షి ఆని ఎలుకో పక్షి వన్నెట్లు.

2. ఏక చుట్టమైతే లేక చుట్టమా.

3. కోటి విద్యలు కూటి కొరకే.

4. అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు.

5. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చినట్లు.

X. ఈ క్రింది వాక్యాలలోని పర్యాయపదాలు గుర్తించి రాయండి 3 x 1 = 3M

i. వృద్ధులైన తల్లిదండ్రులకు పిల్లల అండ ఎంతో అవసరం . అందుకే వారికి ఆసరాగా ఉండడం మానధర్మం . తోడుగా ఉండడం మన కర్తవ్యం ..

ii. విద్యార్థులు కేవలం విద్యలోనే వికాసం కాకుండా , సమాజానికి సంబంధించిన అనేక విషయాలలో జ్ఞానం సంపాదించి , ప్రగతి సాధించాలి ..

iii. రాజు మరణిస్తే ఒక తార రాలిపోతుంది .కవి మరణిస్తే ఒక నక్షత్రం ఆకాశానికి ఎక్కుతుంది అన్నాడు జాషువా కవి.

XI. క్రింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి సొంతవాక్య ప్రయోగం చేయండి. 2 x 2 = 4M

i. తృణప్రాయం
ii. సుగ్రీవాజ్ఞ
iii. ఓనమాలు దిద్దు
iv. భగీరథ ప్రయత్నం

XII. క్రింది సామెతలలో రెండింటికి అర్థాలు రాయండి. 2 x 1 = 2M

i. దొంగకు తేలు కుట్టినట్లు.
ii. పిట్ట కొంచెం కూత ఘనం.
iii. కుండలో పోస్తే గాని తీర్థం కాదు.
iv. మెరిసేదంతా మేలిమి కాదు.

## Section-D (32 Marks)

XIII. క్రింది ప్రశ్నలలో రెండింటికి సూరేసి పదాలలో సమాధానాలు రాయండి. 2 X 3 = 6M

1. సంపాదకీయాలు సమకాలీన అంశాలను ప్రతిబింబిస్తాయి దీనిని సమర్థిస్తూ రాయండి.
2. మనుమరాలి మాటలి విని తాతయ్య ఎందుకు ఆత్మర పడ్డాడు.
3. తెలంగాణను ఆజిప్పువలె ప్రపంచపు అంగడి – అనడానికి కారణాలు రాయండి.
4. నగరంలో మనిషి జీవనవిధానం గురించి మీ అభిప్రాయం రాయండి?

XIV. క్రింది ప్రశ్నలలో మూడింటికి అరవైయేసి పదాలలో సమాధానాలు రాయండి. 3 X 2 = 6M

1. నాటి తెలంగాణలో కూడా తెలుగు భాష ఉచ్ఛస్థితిలో ఉందని ఎట్లా చెప్పగలవు.
2. త్యాగి లక్షణాలెట్లా వుండాలి?
3. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును జాతి చరిత్రలో ఒక అద్భుతమైన ఘట్టంగా ఎందుకు అనుకుంటున్నారు.
4. సామల సదాశివ గారి రచనాశైలిని ప్రశంసిస్తూ రాయండి.

XV. ఈ క్రింది పద్యంలో ఒక దానికి ప్రతిపదార్థమును రాయండి. 1x6 = 6M

1. సిరి లేకైన విభూషితుండె యగు భాసిల్లున్ బుధుండాదటన్
గురుపాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్
స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనో
హర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతివాచస్పతీ!

2. తెలగాణా బవదిము పుత్రకులలో తీండ్రంబు వైష్ణవ్య సం
చలమ్ముగ్మరక పోవదు వసుధా చక్రమ్ము సారించి ఉ
త్కలనైషాలిక టానునిచి పిలిచి దేశంబంతటన్ కాంతె వా
ర్థలు నిండించిరి వీరు వీరులు ఖరాల్లల తెల్గుబిడ్డల్ భళా!

XVI. క్రింది ప్రశ్నలలో ఏవేని రెండింటికి నూరేసి పదాలలో సమాధానములు రాయండి. 2 X 3 = 6M

1. నగర జీవితంలోని ప్రతికూల అంశాలను ఇంత కఠినంగా వర్ణించడంలో కవి ఆంతర్యం ఏమిటి?
2. గ్రామం వల్ల కలిగే ఆనందాలేమిటి?
3. బిక్ష పాఠంలోని కథను సంక్షిప్తంగా రాయండి.
4. మానవునికి కావలసిన వసతి సౌకర్యాలు ఏ విధంగా వుండాలి?

XVII. క్రింది ప్రశ్నలలో రెండింటికి నూట ఇరవైయేసి పదాలలో జవాబులు రాయండి 2 X 4 = 8M

1. రామలక్ష్మణులు విశ్వామిత్ర యాగాన్ని రక్షించిన వృత్తాంతాన్ని తెల్పండి.
2. సీతారాముల వివాహ వృత్తాంతాన్ని రాయండి.
3. రామ రావణ యుద్ధాన్ని గురించి వివరించండి.
4. భరతుని పాదుకా పట్టాభిషేకాన్ని గురించి తెలపండి.

---xx---

2. కారే రాజులు? రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిం బొందరే?
వారేరీ సిరి మూట గట్టుకొని పోవంజాలిరే? భూమిపైఁ
బేరైనం గలదే? శిబిప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు? వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా!